చెన్నూర్ పాఠశాల ప్రధాన గేటుకు మరమ్మతులు

గేటుకు మరమ్మతులు చేయిస్తున్న కౌన్సిలర్ రేవెల్లి మహేశ్

చెన్నూర్, ఆగస్టు 21 : బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలోని 'బాల్క ఫౌండేషన్' ద్వారా చెన్నూర్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన గేటుకు మరమ్మతులు చేయించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల గేటు విరిగిపోవడంతో ఆవరణలో పశువులు, కుక్కలు సంచరిస్తున్నాయి. ఈ విషయానిన గమనించిన పట్టణ మున్సిపాల్ కౌన్సిలర్ రేవెల్లి మహేశ్ బుధవారం మరమ్మతులు చేయించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల క్రీడా మైదానానికి వచ్చే వాకర్స్, క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతి సురేశ్, మేకల వెంకటేశ్, రాదండి పవన్, గడ్డం రంజిత్, సుద్దాల ప్రశాంత్, బోగె బన్ని తదితరులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలకే జిజ్ఞాస ప్రయోగాలు

తాండూర్, ఆగస్టు 21 : విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు పెంపొందించేందుకే జిల్లా సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో జిజ్ఞాస ప్రయోగాలు చేపడుతున్నట్లు జిల్లాస్థాయి జిజ్ఞాస సంచార ప్రయోగశాల నిర్వాహకులు సాయికుమార్, సంపత్ పేర్కొన్నారు. మండలంలోని మాదారం త్రీ ఇంక్లైన్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానవ శరీరంలో అంతర్గత అవయవాలు, స్వయంగా ప్రయోగ పరికరాల ద్వారా ప్రయోగ నైపుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలో తెలియజేశారు. ఒకటి నుంచి ఏడోతరగతి విద్యార్థులకు కృత్యాధార బోధనలతో ఆసక్తి పెంపొందించారు. ఈ ప్రయోగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్, ఉపాధ్యాయులు శేఖర్, కగపతి పాల్గొన్నారు.

ఐదుగురు యువకుల అరెస్ట్

చెన్నూర్ రూరల్, ఆగస్టు 21 : మండలంలోని కిష్టంపేటలో జనగామ రజినీకాంత్, సయ్యద్ అజ్జు, దాసరి అరుణ్, జాడి సాయిపవన్, ఎండి తౌఫిక్‌ను గంజాయితో పట్టుకున్నట్లు సీఐ రవీందర్ తెలిపారు. ఎస్ఐ సుబ్బారావు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, యువకులు అనుమానాస్పందంగా కనిపించినట్లు పేర్కొన్నారు. పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా, 90 గ్రాముల గంజాయి లభించినట్లు తెలిపారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుంచి గంజాయి తెచ్చి, వారు వినియోగిస్తూ, పలువురు యువకులకు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. వారి వద్ద నుంచి 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఒకరి రిమాండ్

కౌటాల, ఆగస్టు 21 : తలోడి గ్రామానికి చెందిన మద్దెల సతీశ్ మంగళవారం నాగెపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గంజాయి అమ్ముతూ పట్టుపడినట్లు సీఐ ముత్యం రమేశ్ బుధవారం తెలిపారు. 160 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ రూ.5వేలు ఉంటుందని పేర్కొన్నారు. అతనిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాలు అమ్మినా, కొనుగోలు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌటాల ఎస్ఐ మధూకర్ ఉన్నారు.

వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

జైపూర్, ఆగస్టు 21 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని కిష్టాపూర్, వేలాల, పౌనూర్, శివ్వారం గ్రామాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. వాడల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కిష్టాపూర్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్డుపై పడేసిన ఓ దకాణా యజమానికి రూ.2వేల జరిమానా విధించారు. గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో బాపు, ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

ఇబ్బందుల్లేకుండా భూ సేకరణ చేపట్టాలి

- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్
- నాగ్‌పూర్-విజయవాడ జాతీయ రహదారి 163 భూ సేకరణపై సమీక్ష

సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు

నస్పూర్, ఆగస్టు 21 : నాగ్‌పూర్-విజయవాడ జాతీయ రమదారి 163(గ్రీన్‌ఫీల్డ్)కు సంబంధించి భూ సేకరణలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అన్నారు. హైదరాబాద్ నుంచి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్డీవోలతో సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా నాగ్‌పూర్-విజయవాడ వరకు నిర్మించే జాతీయ రహదారి 163లో (మంచిర్యాల-ఖమ్మం వరకు) భూ సేకరణ ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. భూములు కోల్పోయిన వారికి జాతీయ రహదారుల చట్టం ప్రకారం పరిహారం నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో 110.6 హెక్టార్లకుగాను 83.05 హెక్టార్ల భూమి అప్పగించినటుల, 27.59 హెక్టార్ల భూమి రావాల్సి ఉందన్నారు. 12.81 హెక్టార్ల భూమికి సంబంధించి పరిహారం అందించగా, అధిక పరిహారం కోసం తిరిగి ఇచ్చినట్లు చెప్పారు. 5.33 హెక్టార్ల భూమి వివరాలు భూమిరాశి పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. ప్రక్రియ పూర్తయిన వెంటనే పరిహారం అందిస్తామని వివరించారు. భూ సేకరణకు సంబంధించి ఆర్బిట్రేషన్ పరిహారం నిర్ణయించే అధికారం కలెక్టర్‌కు మాత్రమే ఉంటుందని ప్రధాన కార్యదర్శి తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

వేమనపల్లి, ఆగస్టు 21 : విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ సూచించారు. వేమనపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

భీమారం, ఆగస్టు 21 : ఆంటి నార్కోటిక్ అవేర్నెస్ డే లో భాగంగా జడ్పీ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ రాములు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భూమన్న, హెడ్ కానిస్టేబుల్ పున్నం, పాఠశాల హెడ్‌మాస్టర్ విక్రమ్ పాల్గొన్నారు.

జన్నారం, అగస్టు 21 : జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కవ్వాల్ ప్రభుత్వ బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎస్ఐ రాజవర్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాసిపేట, ఆగస్టు 21 : కాసిపేట జూనియర్ కళాశాలలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజన్న, ప్రిన్సిపాల్ శంకర్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కొండాపూర్ యాపలో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

కోటపల్లి, ఆగస్టు 21 : కోటపల్లిలోని పాఠశాలలో విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, వాటి వల్ల కలిగే అనర్థాలపై వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కోటపల్లి ఎస్ఐ రాజేందర్, పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఆగస్టు 21 : బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెయింట్ మేరీస్, కృష్ణవేణి టాలెంట్ పాఠశాలల్లో రూరల్ సీఐ అష్జలుద్దీన్ విద్యార్థులకు మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ మహేందర్, ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్, కరస్పాండెంట్లు ఈరబత్తుల రమేశ్, జేక్, పిన్సిపాల్ జిన్సి కొరియన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రి, ఆగస్టు 21 : మందమర్రి పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులకు సీఐ శశిధర్ రెడ్డి అవగాహన కలిపంచారు. గంజాయి మహమ్మారి నిర్మూలన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఎస్ఐ రాజశేఖర్, పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, ఆగస్టు 21 : శ్రీరాంపూర్‌లోని ప్రభుత్వ ఐటీఐలో విద్యార్థులకు శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ అవగాహన సదస్సు నిర్వహించారు. యువత తమ శక్తి యుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోవద్దని సూచించారు. వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 21 : కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్‌లో బుధవారం సీఎండీ గౌతమ్‌కు మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగిర్ వినతిపత్రం అందించారు. కొన్ని నెలలుగా కార్మికులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన నాయకులున్నారు.

పిడుగు పడి ఎద్దు మృతి

జైనూర్, ఆగస్టు 21 : దబోలి జీపీ పరిధి లొద్దిగూడ గ్రామంలో గేడం నవీన్‌కు చెందిన ఎద్దు మంగళవారం పిడుగుపాటుతో మృతిచెందినట్లు బాధితుడు తెలిపాడు. దాని విలువ రూ.40 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

ఆకెనపల్లిని సందర్శించిన పాలాస వ్యవసాయ విద్యార్థులు

బెల్లంపల్లి, ఆగస్టు 21 : పాలాస వ్యవసాయ విద్యాలయానికి చెందిన ఐదుగురు విద్యార్థులు మండలంలోని ఆకెనపల్లి గ్రామాన్ని బుధవారం సందర్శించారు. ఐదు నెలల పాటు ఇక్కడే వ్యవసాయంపై క్షేత్ర పర్యటన చేయనున్నారు. రైతులతో కలిసి వ్యవసాయంలో మెలకువలు నేర్చుకోనున్నారు. ఈ సందర్భంగా వయ్యారి భామ కలుపు మొక్క నివారణపై అవగాహన ర్యాలీ తీశారు. ఈ మొక్కతో శ్వాస సంబంధిత వ్యాధులతో పాటు పంట దిగుబడి 40 నుంచి 50 శాతం తగ్గుతుందని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి ప్రేమ్‌కుమార్, ఏఈవో శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

మంచిర్యాల (ఏసీసీ)/కౌటాల/జన్నారం/లక్షెట్టిపేట/బెల్లంపల్లి/ కాగజ్‌నగర్, ఆగస్టు 21 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆ పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో చేపట్టిన బంద్ సంపూర్ణమైంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి, బైక్ ర్యాలీ తీశారు. ఆర్టీసీ బస్ డిపో గేటు ఎదుట ధర్నా చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు జుపాక సుధీర్, పొట్ట మధూకర్, పాల్లెపు శంకరయ్య, నక్క శ్రీనివాస్, సోగాల కిష్టయ్య, మండల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. కౌటాల మండల కేంద్రంలో మాల మహానాడు, నేతకాని, మహార్ సంఘం నాయకులు ర్యాలీ తీశారు. జన్నారం మండల కేంద్రంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు బంద్ పాటించాయి. మాల మహానాడు నాయకులు డాక్టర్ బెంజిమన్, సిటిమల భరత్‌కుమార్, సురేశ్, పాత బాల్‌రాజ్, దేవేందర్, సంజీవ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. లక్షెట్టిపేట పట్టణంలో వ్యాపార సముదాయాలు, ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేయగా, ప్రభుత్వ పాఠశాలలకు మాల మహానాడుతో పాటు వారి అనుబంధ సంఘాల నాయకులు బంద్ చేయించారు. నాయకులు గరిసె రవీందర్, గుత్తికొండ శ్రీధర్, దమ్మ నారాయణ, ఆసాది పురుషోత్తం, భూపెల్లి మల్లేశ్, మాలెం చిన్నయ్య, బైరం లింగన్న, రాజు, నరేశ్, రవి, అశోక్, శాంతి, శ్రీనివాస్, సందీప్, కుమార్, మల్లేశ్, రఘు తదితరులున్నారు. బెల్లంపల్లి పట్టణంలో బంద్ పాక్షికంగా జరిగింది. ఉదయం నుంచే వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు తెరుచుకున్నాయి. 11 గంటలకు నాయకులు మూసివేయించారు. కాంటా చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. నాయకులు యాదగిరి, రాజేశ్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు. బెజ్జూర్ మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ పోరాట కమిటీ నాయకులు రాస్తారోకో చేపట్టారు. మండల కేంద్రంలోని పర్యటించిన కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు వినతి పత్రం సమర్పించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ తీశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు డోంగెర సునీల్, వెంకటేశ్, శ్రీనివాస్, శివం, విశ్వజట్టా తదితరులు పాల్గొన్నారు. చింతలమానేపల్లి, ఆగస్టు 21 : మండలంలోని డబ్బా గ్రామంలో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే వాహనాన్ని దళిత సంఘాల నాయకులు అడ్డుకున్నారు. వినతిపత్రాన్ని అందజేశారు.

ఆత్మీయ అభినందన కార్యక్రమం

సిర్పూర్(టీ), ఆగస్టు 21 : మండలంలోని వేంపల్లి జడ్పీ పాఠశాలలో బుధవారం బదిలీ అయిన, ఉద్యోగోన్నతి, విరమణ పొందిన ఉపాధ్యాయుల ఆత్మీయ అభినందన కార్యక్రమం నిర్వహించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ డీఈవో అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విరమణ పొందిన ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి, ధనలక్ష్మి, శాంతికుమారి పాల్గొన్నారు.

పనుల పరిశీలన

కాగజ్‌నగర్, ఆగస్టు 21 : కోసిని జీపీ పరిధిలో హరిత నిధి పథకంలో జరిగిన పనులను బుధవారం మంచిర్యాల ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించారు. డీఎఫ్‌వో వేణుబాబు, సిబ్బంది రవి, ఎంపీడీవో రమేశ్, సిబ్బంది సోయబ్, అట వీ శాఖ అధికారులు రమాదేవి, శేశిధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సెక్స్ రాకెట్ ముఠా గుట్టు రట్టు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 21: మంచిర్యాలలో సెక్స్ రాకెట్ ముఠా గుట్టు రట్టు చేశారు. నిర్వాహకుడితో పాటు ఆరు గురు విటులను అరెస్ట్ చేశారు. బుధవారం మంచిర్యాల సీఐ బన్సీలాల్‌తో కలిసి ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్ వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జన్మభూమినగర్ ఎల్ఐసీ కాలనీ ఎదురుగా ఉన్న ఓ గెస్ట్ హౌస్‌ను హమాలీవాడకు చెందిన శ్రీరామోజు కరుణాకర్ లీజుకు తీసుకున్నాడు. బెల్లంపల్లికి చెందిన శాతాని శంకర్‌ను మేనేజర్‌గా నియమించి అమ్మాయిలతో రెండు నెలలుగా వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. వారం క్రితం కరీంనగర్‌కు చెందిన ఓ మహిళను సోషల్ మీడియా ద్వారా శంకర్ పరిచయం చేసుకొని షార్ట్ ఫిలిమ్స్‌లో అవకాశం కల్పిస్తానని, డబ్బులు పెద్ద మొత్తంలో ఇప్పిస్తానని మభ్యపెట్టాడు. అతని మాటలు నమ్మి మంగళవారం రాత్రి మంచిర్యాలలోని గెస్ట్ హౌస్‌కు ఆమె వచ్చింది. అప్పటికే ఆ మహిళ ఫొటోను విటులకు వాట్సాప్ ద్వారా పంపించాడు. ఫొటో చూసి ఆరు గురు విటులు గెస్ట్‌హౌస్‌కు వచ్చారు. వీరితో గడిపితే షార్ట్‌ఫిలింలో అవకాశం కల్పిస్తారని శంకర్ చెప్పాడు. భర్త చనిపోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆమె అంగీకరించింది. అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం రాత్రి 10 గంటలకు గెస్ట్‌హౌస్‌కు చేరుకొని శంకర్‌తో పాటు విటులు బెల్లంపల్లికి చెందిన కొప్పర్తి నవీన్, దేవ పోశమల్లు, రామకృష్ణాపూర్‌కు చెందిన గండి రమేశ్, మంచిర్యాల హమాలీవాడ కొలిపాక రాజశేఖర్, సీసీసీ నస్పూర్‌కు చెందిన గొల్లపల్లి శేఖర్, మందమర్రికి చెందిన మోహిన్‌ను పట్టుకొని వారి వద్ద నుంచి రూ.15వేలు, మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కోసం కోర్టులో హాజరు పరిచారు. ఇందుకు మరో నిర్వాహకుడు కరుణాకర్ పరారీలో ఉన్నాడు. బాధిత మహిళను సఖీ సెంటర్ ద్వారా వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ సమావేశంలో ఎస్ఐ సురేశ్ పాల్గొన్నారు. ఈ వ్యభిచారం నిర్వహిస్తున్న శాతని శంకర్ ఫోన్లో ప్రముఖుల ఫోన్ నంబర్లున్నాయని, వాట్సాప్‌లో కోడ్ లాంగ్వేజ్ ద్వారా సందేశాలు పంపుకుంటున్నట్లు విచారణలో తేలిందని ఏసీపీ తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

హాజీపూర్, ఆగస్టు 21 : ముల్కల్లలో మంచిర్యాల లయన్స్ క్లబ్, రేకుర్తి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 80 మందికి పరీక్షలు చేసినట్లు, 22 మందిని ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి దవాఖానకు పంపిస్తున్నట్లు వివరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ బాల్ మోహన్, గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడు రాకేశ్ రెడ్డి, క్యాంప్ టెక్నీషియన్ రియాజ్, డాక్టర్ సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్థిక మోసాలపై అవగాహన

తాండూర్, ఆగస్టు 21 : తాండూర్ ఐబీలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై టీజీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. మేనేజర్ ఇందాని, ఏఎంహెచ్ సాధన, ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్‌కుమార్, బ్యాంక్ ఉద్యోగులు కే మౌనిక, గీత, ఆదిత్య పాల్గొన్నారు.

డిజిటల్ పేమెంట్ చేయవచ్చు

తాండూర్, ఆగస్టు 21 : తాండూర్ ఐబీలో విద్యుత్ వినియోగదారులకు కరెంటు బిల్లుల ఆన్‌లైన్ చెల్లింపులపై బుధవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. డిజిటల్ పేమెంట్‌కు డిస్కమ్‌లు గుడ్‌బై చెప్పడంతో బిల్లుల చెలిలంపులు భారీగా తగ్గిపోయాయని, మళ్లీ పునరుద్ధరించినట్లు తాండూర్ ఏఈ ప్రభాకర్ తెలిపారు. సబ్ ఇంజినీర్ కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, లైన్‌మన్ నరేశ్ పాల్గొన్నారు.

ఎంసీహెచ్‌కు మద్యం తాగిరావద్దు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 21 : మంచిర్యాల ఎంసీహెచ్‌లోకి ఎవరూ మద్యం తాగి రావద్దని పట్టణ సీఐ బన్సీలాల్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి దవాఖాన పరిసర ప్రాంతాల్లో తమ సిబ్బందితో ఆకస్మిక తనిఖీ చేశారు. ఇద్దరిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసి, దవాఖానలో మద్యం తాగిన ఐదుగురిని గుర్తించి బయటకు పంపించినట్లు తెలిపారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

బెల్లంపల్లి, ఆగస్టు 21 : బెల్లంపల్లి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వెనుక, ఎల్లమ్మ గుడి ఆలయ సమీపంలోని ప్రభుత్వ భూమిలో గల అక్రమ నిర్మాణాలను టాస్క్‌ఫోర్స్ బృందం జేసీబీ సాయంతో బుధవారం కూల్చివేసింది. బెల్లంపల్లి రూరల్ సీఐ అష్జలుద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్మాణాలను కూల్చవద్దని కొందరు అడ్డుకోగా, వారిని నిలువరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దరఖాస్తు చేసుకోండి

నస్పూర్, ఆగస్టు 21 : కేజీబీవీల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్, పీజీసీఆర్టీ, సీఆర్టీ, ఏఎన్ఎం, పీఈటీ, అకౌంటెంట్లు బదిలీల కోసం దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకకు 22 నుంచి 23వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.

పట్నాపూర్‌లో డీఆర్డీవో పర్యటన

జైనూర్, ఆగస్టు 21 : పట్నాపూర్ గ్రామ పంచాయతీలో బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం పర్యటించారు. ఐఈసీ నోడల్ అధికారి మల్లేశ్, అదనపు కార్యక్రమ అధికారి నగేశ్, టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్, లింగేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ్ పాల్గొన్నారు.

పాలకవర్గం సమావేశం

రెబ్బెన, ఆగస్టు 21 : ఆసిఫాబాద్ డీసీవో ఆదేశాల మేరకు పాలకవర్గ సమావేశంలో పీఏసీఎస్ సీఈవో సంతోష్‌ను తొలగించినట్లు చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. రెబ్బెన పీఏసీఎస్‌లో బుధవారం పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. సంతోశ్ పై వస్తున్న అవినీతి ఆరోపణలకు రెబ్బెన పీఏసీఎస్ పాలక వర్గానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

చికున్ గున్యాను జయించిన 30 రోజుల శిశువు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 21 : మంచిర్యాల జిల్లాలో 30 రోజుల శిశువు చికున్ గున్యా జ్వరాన్ని జయించింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. శ్రీరాంపూర్‌కు చెందిన 30 రోజుల శిశువుకు పది రోజుల క్రితం జ్వరం రావడంతో తల్లిదండ్రులు బుద్దే సురేందర్, స్రవంతిలు వారం క్రితం మంచిర్యాలలోని మల్లికార్జున పిల్లల దవాఖానకు తీసుకెళ్లారు. శిశువును పరీక్షించిన వైద్యుడు శ్రీనివాస్ వర్మ చిన్నారి చర్మం ఊడిపోవడం గమనించారు. వెంటనే ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకుని చికిత్సను ప్రారంభించారు. జ్వర పరీక్ష కోసం బ్లడ్ శాంపిల్‌ను సేకరించి హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించారు. అక్కడ చిన్నారి చికున్ గున్యా పాజిటివ్ అని తేలింది. అప్పటికే సీవియర్ స్టేజ్ కావడంతో చర్మం ఊడిపోతున్నట్లు గుర్తించారు. దీంతో వైద్యుడు స్థానికంగానే ట్రీట్‌మెంట్‌ను అందించాడు. నాలుగు రోజుల చికిత్స తర్వాత శిశువు ఆరోగ్యం మెరుగుపడి ప్రస్తుతం పూర్తిగా కోలుకుని చికున్ గున్యా వ్యాధిని జయించింది. దీంతో శిశువు తల్లిదండ్రులు తమకు ఎలాంటి ఫీజు తీసుకోకుండా తమ బిడ్డకు ప్రాణం పోసినందుకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి బోడ జనార్దన్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

నెన్నెల, ఆగస్టు 21 : మండలంలోని జోగాపూర్ మాజీ సర్పంచ్ గడ్డం నవీన్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బోడ జనార్దన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నవీన్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీకి మొదటి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

వాంకిడి, ఆగస్టు 21 : ఐకేపీ వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఐకేపీ వీవోఏల సంఘం మండల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. మండల అధ్